ప్రజాశక్తి
సోమవారం 8 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




కోడూరు తీరంలో వర్షం జోరు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం కోడూరు సముద్రతీరంలో ఆదివారం కురిసిన వర్షంలో పర్యాటకులు తడిసి ముద్దయ్యారు. వర్షాకాలంలోనూ మండుతున్న ఎండల నుం చి కాస్త ఉపశమనం పొందాలన్న ఆలోచనతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు కోడూరు సముద్ర తీరాని కి చేరుకొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గం టల వరకు సరదాగా గడిపారు. అయితే ముందస్తు ఎ టువంటి వర్ష సూచనలు సైతం కనిపించక పోయినప్ప టికి సాయంత్రం ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో వున్న ట్టుండి వర్షం కురవడం ప్రారంభం అయ్యింది. దాంతో ప ర్యాటకులు జోరుగా కురిసిన వర్షంలో ముద్ద ముద్దగా తడిసిపోయారు.



జక్కా వెంకయ్య భవన్

ప్రజా సేవకు అంకితం..!

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



జక్కా వెంకయ్య భవనాన్ని ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ ఏ తరహాలో ప్రజా సేవకు అంకితమైందో అదే విధంగా జక్కా వెంకయ్య భవన్ ప్రజా సేవకు అంకితం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని అపోలో సెంటర్‌లో జక్కా వెంకయ్య భవన్ (సిపిఎం కార్యాలయం) ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సిపిఎం శ్రేణులు ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి అపోలో సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జక్కా వెంకయ్య భవన్‌ను వి శ్రీనివాసరావు ప్రారంభించారు. తర్వాత కార్యాలయం ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభవన్‌లో విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా ఏపి, తెలంగాణ సిఎంలు సంయుక్తంగా నిర్వహించిన కీలక సమావేశంలో రెండు కమిటీలను ఏర్పాటు చేయ డాన్ని సిపిఎం స్వాగతిస్తుందన్నారు. మంత్రుల తో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీలు ఈసమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పడం శుభపరిణామన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో తక్కువ సంఖ్య బలం ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తమకు ప్రత్యేక హోదా కావాలని అడిగారని, మెజార్టీ సభ్యులు కలిగిన టిడిపి మాత్రం దీనిపై స్పందించ చకపోవడం శోచనీయమన్నారు. జక్కా వెంకయ్య భవనం ప్రజాసమస్యల పరిష్కారానికి, ఉద్యమాల రూప కల్పనకు కేంద్ర బిందువుగా నిలవాలని అభిప్రాయ పడ్డారు. జక్కా వెంకయ్య గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ ఆయన పేరుతో ప్రారంభించిన కార్యాలయం ఏ విధంగా పనిచేస్తోందో సులభంగా అర్థమవుతుందన్నారు. ఎన్నికల్లో పార్టీకి ఓటింగ్ శాతం తగ్గిందని, పార్టీ పని అయిపోయిందని, అనేక మంది ప్రచారం చేశారన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజేపిని సాగనంపేందుకు ఇండియా కూటమి పేరుతో ప్రయత్నం చేసి,బలమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో బలపడేందుకు సిపిఎం తన సొంత రాజకీయ విధానంతో ముందుకు పయనిస్తుం దన్నారు. రాష్ట్ర ప్రజలు బిజేపిని తిరస్కరించారన్నారు. టిడిపి, జనసేన పొత్తులతో రాష్ట్రంలో బిజేపి విస్తరించేందుకు సర్వశక్తులు ఒడ్డుతుందన్నారు. బిజేపి అధికారం ఉన్న ప్రాంతాల్లో మత విద్వేషాలను రెచ్చ గొడుతూ శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తుం దన్నారు. మతాన్ని రెచ్చ గొట్టడమే బిజేపి విధాన మన్నారు. ఇలాంటి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవ హరించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జక్కా వెంకన్న ఏ తరహాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారో అదే బాటలో ఈ భవనం నుంచి నిర్వహించాలని పిలుపునిచ్చారు. సోమశిల ఏప్రాన్‌కు తక్షణమే మరమ్మతులు నిర్వహించేందుకు టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల న్నారు. ఈసమస్యలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. కరకట్లకు సంబంధించిన మరమ్మతులు ప్రభుత్వం తక్షణమే చేపట్టాలన్నారు. మరమ్మతులు చేపట్టని పక్షంలో వర్షాలు సంభవిస్తే చుట్టుపక్కల ప్రాంతాలన్నీ నీటితో నిండిపోతాయన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ప్రజలను కలుపుకొని సిపిఎం ఉద్యమం నిర్వహిస్తుం దన్నారు. టిడ్కో ఇళ్లలకు సంబంధించిన రుణాలు చెల్లించాలని లబ్ధి దారులకు బ్యాంకు అధికారులు నోటీసులు, ఫోన్లు చేస్తున్నా రన్నారు.వెంటనే టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు. జిల్లాలో జరిగిన అక్షరాస్య ఉద్యమం నుంచి సారా వ్యతిరేక ఉద్యమం, మత సామరస్యం కోసం జిల్లా వ్యాపితంగా పాదయాత్రలు నిర్వహించిన ఘనత సిపిఎంకే ఉందన్నారు. అంతే కాకుండా జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సైతం పాదయాత్రలు చేపట్టామన్నారు.



ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి ర్యాలీగా వస్తున్న సిపిఎం శ్రేణులు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలోని ఏ డివిజన్‌లోనూ ఇంతటి స్థాయిలో పార్టీ కార్యాలయం లేదన్నారు. ఈ ప్రాంతం నుంచి నిర్వహించిన ప్రజా ఉద్యమాలు, సాధించిన విజయాలకు ఉదాహరణే ఈ భవనం అన్నారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలను ఆలపించారు. సభకు 17వ డివిజన్ సిపిఎం శాఖా కార్యదర్శి కట్టా సతీష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తిశ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, న్యాయవాది జక్కా శేషమ్మ, తదితరులు ప్రసంగించారు.



జక్కా వెంకయ్య భవన్ ఎదుట సిపిఎం పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వి శ్రీనివాసరావు




సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

'పోలవరం'పై చంద్రబాబు చిన్నచూపు

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శ

ప్రజాశక్తి - నెల్లూరు : పోలవరం గురించి చంద్రబాబు ఏ రోజు పట్టిం చుకున్న దాఖలాలు లేవని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వైసిపి కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు పోలవరం కోసం ఏం చేశాడో ప్రజలకు చెప్పాలన్నారు. నిజానికి పోలవరం కు ఊపిరి పోసింది దివంగత వైయస్ రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మొదటి ఐదేళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం వహించా రని, రైతుల గురించి సాగునీటి ప్రాజెక్టుల గురించి ఏ రోజు కూడా చంద్రబాబు ఆలోచన చేయలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ముఖ్య మంత్రి చంద్ర బాబు ఎందుకు రాజీ పడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణాలో కొన్ని గ్రామాల విలీనం కొత్త సమస్యలకు కారణం కాదా అన్నారు. ఉన్నత స్థాయి ముఖ్యమంత్రు ల సమావేశం మొక్కుబడిగా సాగిందన్నారు. ప్రత్యేక హెూదాపై వైసీపీ ప్రభుత్వం ప్రయత్నం చేసినా.. కేంద్రం పెడ చెవిన పెట్టిందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-కందుకూరు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి 164 సీట్లతో భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం లాక్ సెంటర్ వినాయకుడు గుడి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం" వరకు పాదయాత్ర సాగుతోంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధు నేతృత్వంలో 14రోజులు 400 కిలోమీటర్లు చేసే మహాపా దయాత్ర లో 60 మంది కొల్లూరు మండలం నుంచి తిరుపతి వరకు నడుస్తున్నారు. 7వరోజు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలంలో జరిగిన మహా పాదయాత్రకు కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఉలవపాడు, గుడ్లూరు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.



పాదయాత్ర బృదానికి సంఘీబావం తెలిపిన ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రత్యేక బ్యాచ్ ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ జనార్ధన స్వామి గుడి పక్కన ఉన్న శ్రీ విద్య అకాడమిలో డిఎస్‌సి తదితర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ప్రయివేటు ఉద్యోగుల కోసం సాయంత్రం పూట ప్రత్యేక బ్యాచ్ ఏర్పాటు చేసినట్లు నిర్వా హకులు తెలిపారు. అపార అనుభవజ్ఞులైన అధ్యా పకులచే బోధన ఉటుందన్నారు. వివరాలకు 7013274369, 91541 03090 నెంబర్లకు సంప్రదించాలన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా మ్యాంగో డే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : న్యూట్రిషన్ డీల్ డేలో భాగంగా కందుకూరు కోవూరు రోడ్డులో శ్రీ గాయత్రీ ఒలంపియాడ్ స్కూల్లో ఆదివారం మ్యాంగో డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ భరద్వాజ్‌ఈ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులను ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల పండుగ వాతావరణాన్ని సంతరిం చుకుంది. పేపర్ తో చేసిన మామిడికాయలు, పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మామిడికాయల చిత్రపటాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నీలు కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మామిడికాయలలో ఉన్న న్యూట్రిషన్ విశిష్టతల గురించి వివరించారు.కరస్పాండెంట్ భరద్వాజ మాట్లాడుతూ మామిడి కాయలు సీజనల్గా వేసవిలో వస్తాయని మామిడికాయ న్యూట్రిషన్ ఫుడ్ అని, మామిడికాయలు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 6వ వార్డులో షేక్ కరిముల్లా, ముస్తఫా కుమారుడు కుమార్తెల అకికా ఫంక్షన్ కార్యక్రమంలో కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. చిన్నారులను ఆశ్వీరదించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు షేక్ మున్న, వార్డు నాయకులు పఠాన్ షౌకత్, పఠాన్ మస్తాన్, ఎం నరేంద్ర, రమేష్ ఉన్నారు.




ఘనంగా ప్రమాణస్వీకారోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నెల్లూరులోని ఓ కళ్యాణ మండపంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు గా గుడ్లదొన. శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా ఇసుకపల్లి. కామేశ్వర ప్రసాద్ తదితర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కందుకూరు నియోజకవర్గం నుంచి మంచిరాజు. వెంకట మురళీ మోహన్, కాకర్ల రాజగోపాల్ గార్లు నియమిం చబడి ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిధి గా నెల్లూరు ఆర్‌డొ మలోల్, రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. నెల్లూరు, కోవూరు, కావలి తదితర ప్రాంతాలనుండి బ్రాహ్మణ బంధువులు విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేసినారు.

నిత్యావసరాలు అందజేత


ప్రజాశక్తి - నెల్లూరు : నిమ్మకంటి గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా జనహిత వాత్సల్య ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర వస్తువులను ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.సాంబశివరావు కు అందజేశారు. మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు పరిమళ, ప్రఫుల్ల, నారాయణరాజు, విజయమ్మ, సురేష్ లు ఆదివారం ఆశ్రమంలో జరిగిన ఒక కార్యక్ర మంలో నిత్యవసర వస్తువులు అందజేశారు. వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు హంగు ఆర్భాటాలకు పోకుండా డబ్బులు వధా చేయకుండా అనాథ బిడ్డలను మంచిగా ఆదరించే వాత్సల్య ఆశ్రమానికి ప్రొవిజన్స్ అందజేయడం అభినం దనీయమన్నారు. కలిగిరి పీహెచ్‌సీ సచివాలయం హెల్త్ సెక్రెటరీ బి కుమారి భర్త హజరత్తయ్య లను ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజెర్ల సుధాకర్ రావు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫీస్ నిర్వహణ అస్తవ్యస్తం



కోతులు,కుక్కలు జలకాలాడే మున్సిపల్ ఆఫీసులో మూతలేని సంపు ఇదే

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కార్యాలయ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. కార్యాలయం లోని ఉద్యోగులు, వివిధ పనులు పై వచ్చే ప్రజలు ఉపయోగించే నీటి తొట్టు పాసిబట్టి మురుగుతో ఉన్న పట్టించుకోవటం లేదు. మున్సిపల్ కార్యాలయం లోని వాటర్ ట్యాంక్‌కు నీటిని తరలించే సంపుపై ఉన్న సిమెంటు మూతలు పగిలిపోయి నెలలు గడుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వదిలేశారు. దీంతో కుక్కలు, కోతులు ఆ సంపు నీటిలో ఎంచక్కా జలకలాడుతున్నాయి. అదే నీటిని మున్సిపల్ ఉద్యోగులు మోకాళ్ల కడగడానికి, మరుగుదొడ్ల కడుక్కోవడానికి ఇతరులకు వాడుతున్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపల్ సిబ్బంది కోతులు ,కుక్కలు ఈతల కొట్టిన నీటిని వాడుతు న్నారంటే ఇక ప్రజల పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ ఉంటుందో అర్థం చేసు కోవ్వంటున్నారు. మున్సిపల్ కార్యాల యం నిర్వహణ అధ్వానంగా ఉందనేందుకు నిదర్శనంగా కార్యాలయం పై న ఉన్న స్లాబ్ లో చెట్లు మొలిచి ఉన్నాయి. అధికారులు పట్టించు కోకపోగా కార్యాల యంలో పనిచేసే అటెండర్లు వాటిని చూస్తూ ఊరు కున్నారు. ఇటీవల ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావు మున్సిపల్ కార్యాల యంలో సమీక్ష నిర్వహిం చారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కార్యాలయానికి వచ్చారు. కార్యాలయం పైన మొలిచి ఉన్న చెట్లను అటెండర్లకు చూపించి వాటిని తొలగించండి లేకపోతే లక్షలాది రూపాయలు పెట్టి నిర్మించిన భవనాలు పగిలిపోయి వృథా అవుతాయని చెప్పిన పట్టించుకోలేదు. కందుకూరు పట్టణంలో పారిశుద్ధ్యం, తాగు నీటి సరఫరా గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిదని జనం వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై పాలకులు, ఉన్నతా ధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజారోగ్యం దెబ్బతింటుదని చెబుతున్నారు.



పాచితో నిండిన వాటర్ ట్యాంక్ ,ఈ మురుగునీరే రోజు మున్సిపాలిటి ఉద్యోలు వాడుతున్నారు..

వైభవంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- కందుకూరు

డిప్లొమా మూడేళ్ల చిన్న కోర్సు అయినా ఉద్యోగం-ఉన్నత చదువుల్లో భారీ అవకాశా లుంటాయని ఎన్నారై మల్టీ నేషనల్ కంపెనీ సిటిఒ సిహెచ్ క్రిష్ణమోహన్ పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ చేతికి తీసుకోగానే పలు కంపెనీలు ఉద్యోగ అవకాశాలివ్వడానికి సిద్ధంగా ఉంటాయన్నారు. ఫస్ట్ ఇయర్ డిప్లమో విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్య పట్ల ఆసక్తి ఉంటే మూడేళ్లలోనే బి.టెక్ డిగ్రీ పూర్తి చేసుకొని పీ.జీ కోర్సులకు వెళ్లే అవకాశం ఉందన్నారు. బిటెక్ విద్యార్థుల్లాగానే ఇతర దేశాల్లో ఎంఎస్ చేయవచ్చన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ డిప్లమో అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. బహత్తర అవకాశాలున్నా యన్నారు. ఇదే కాలేజీలో డిప్లమో చేసిన విద్యార్థులు కొంతమంది చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో ఎంయన్‌సి లలో లక్షలాది రూపాయల వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని అయన వెల్లడించారు. టెక్నికల్ డైరక్టరు డాక్టర్ కె విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో బంగారు భవితకు మార్గదర్శిని డిప్లొమా కోర్సు అని చెప్పారు. ఉద్యోగం, ఉపాధి, ఉన్నత విద్యకు అవకాశాలున్న కోర్సును ఎంపిక చేసుకున్న విద్యార్థులను డాక్టర్ విజయ్ అభినందించారు. ప్రిన్సిపాల్ సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ నవరత్న, మినీరత్న, పబ్లిక్ సెక్టార్ రంగాల్లో డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు పుష్కలంగా ఉన్నాయ న్నారు. కాలేజీ అకాడమిక్స్ ఇన్ చార్జి మీరావలి, డిప్లొమా ఇన్చార్జులు గురు శేషు, సులోచన పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా

అడపా రంగయ్య ఎంపిక

ప్రజాశక్తి - లింగసముద్రం

తెలుగు యువత మండల అధ్యక్షులు అడపా రంగయ్యను నియోజకవర్గ కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా ఎంపిక చేస్తూ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి ఫణి కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కాపుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసిన ఫణి కుమార్ కి ,రాష్ట్ర హక్కుల పరిరక్షణ సమితి నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. కాపులు ఎదుర్కొంటు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పనిచేయడం జరుగుతుందని అదేవిధంగా ఆర్థికంగా వెనుక బడిన కాపులను ఆర్థిక అభివృద్ధి చెందేలా కషి చేస్తానని చెప్పారు. రంగయ్యకు ని పలువురు కాపు నాయకులు అభినందనలు తెలిపారు.



అడపా రంగయ్య



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

104 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో 104 ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కే అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104 ఉద్యోగులను (డ్రైవరు డాటా ఎంట్రీ ఆపరేటర్) అవుట్ సోర్స్ పద్ధతిన కాకుండా ప్రాథమిక వైద్య కేంద్రాల ద్వారా మాత్రమే నిర్వహించాలన్నారు . 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు ప్రతి నెల సకాలంలో వచ్చే విధంగా కోరుతూ గౌరవ మంత్రి ఆనం రామనయనరెడ్డి రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. 104 ఉద్యోగుల యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీ బల్లి జయరాం, వైస్ ప్రెసిడెంట్ వాసు, నెల్లూరు డివిజన్ ఇంచార్జ్ ఎస్.కె సుల్తాన్, ట్రెజరర్ పి. నాగరాజు, ఎస్.కె సందాని భాష, మిగతా సభ్యులు కరిముల్లా, ఎం. పెంచలయ్య, వి. అరవింద్, విజయ్ కష్ణ , ప్రకాష్ , సాయి లక్ష్మణ్, మహమ్మద్ రఫీ, సుబ్రహ్మణ్యం, సిహెచ్ హజరత్తయ్య, తిరుపతి పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న ఫ్యాషన్ డిజైనర్

ప్రజాశక్తి -కందుకూరు

వంద రూపాయలు డబ్బుల కోసం మోసాలు చేసే నేటి రోజుల్లో రూ. 60 వేల బంగారు చైన్ దొరికితే ఆ చైను పోగొట్టుకున్న వారికి కందుకూరు టి ఆర్ ఆర్ కళాశాల వద్ద ఉన్న ఫ్యాషన్ డిజైనర్ కె మాధవి బంగారు చైన్ ఉన్న పర్సును బాధితులకు అందజేసి నిజాయితీని చాటుకుంది. చేజర్ల గ్రామానికి చెంది నెల్లూరు సిటీలో విఆర్ఎ గా పనిచేస్తున్న కుర్రా శ్రీహరి కందుకూరు టిఆర్ఆర్ కళాశాలలో గ్రూప్ – 2 పరీక్షలకు హాజరైన సందర్భంగా తన పర్సును పోగొట్టుకు న్నారు. ఆ పర్సు ఫ్యాషన్ డిజైనర్ కె మాధవి వద్దకు శనివారం చేరింది. మధు పెయింట్స్ యజమాని చల్లా మధు సహ కారంతో ఆమె వాట్సాప్ గ్రూపులో పెట్టించింది. ఆ విషయం తెలుసు కున్న శ్రీహరి వెంట వెంటనే నెల్లూరు నుంచి కందుకూరు వచ్చి మాధవి ఇంటి వద్దకు వెళ్లి ఆ పర్సను చైన్ ను ఆమె నుంచి తీసుకున్నారు. ఫ్యాషన్ డిజైనర్ మాధవికి ధన్యవాదాలు తెలిపారు. సమాచారం అందజేసిన చల్లా మధుకు ధన్యవాదాలు తెలిపారు. నేటి రోజుల్లో కూడా ఇలాంటివారు సమాజంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు తెలిపారు.



పర్సు అందజేస్తున్న ఫాస్యన్ డిజైనర్

సిపిఐ బలోపేతానికి 'కుర్రా' కృషి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో సిపిఐ మార్గదర్శిగా, ఆ పార్టీ బలోపేతానికి సవడారెడ్డి కృషి ఎనలేనిది అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. సిపిఐ నాయకులు కుర్రా సవాడారెడ్డి 27వ వర్ధంతి వేడుకలు స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సవాడారెడ్డి కందుకూరు, కొండేపి నియోజకవర్గాలలో భారత కమ్యూనిస్టు పారీని గ్రామ గ్రామాన విస్తరించటంలో ఎంతో కషి చేశారన్నారు. మంత్రిగా, శాసనసభ్యులుగా ఉన్న చెంచురామానాయుడు, రోశపనాయుడు మరికొంత మంది భూస్వాములు ఆక్రమించిన బంజరు భూములు, ఏటి పోరంబోకు భూములు పేదలకు దక్కేవరకు పోరాడి సాధించిన ఘనత కుర్ర సవడా రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. సవాడారెడ్డి పోరాట స్ఫూర్తి నేటితరానికి స్ఫూర్తి కావాలన్నారు. సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో తాగునీటి కష్టాలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడ్కో గృహ సముదాయంలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ గృహ సముదాయంలో 1056 ఇళ్లు ఉన్నాయి. 700 పైనే గృహాలలో నివాసాలు ఉంటున్నారు. వీరు రెండేళ్లుగా తమకు సరఫరా చేసే నీరు తాగేందుకు పనికి రాదని సోమశిల నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. సోమశిల నీటిని తరలించే పైపులైను అనుసంధానాన్ని ఈ గృహ సముదాయంకు నిర్మాణ సమయంలోనే ఏర్పాటు చేశారు కానీ సరఫరానే లేదు. సోమశిల నీరు విడుదల ఎలా ఉన్నా ప్రస్తుతం అసలు నీటి సరఫరానే లేదు. గత కొన్ని రోజులుగా లీకేజీలతో సరఫరా ఆపేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గృహ సముదాయంలో తాగునీటి పంపిణీ వ్యవస్థకు సాంకేతిక లోపాలు ఉన్నాయి. జీఎం3 పద్ధతిలో నిర్మించిన గృహాల ఆఖరి అంతస్తుపైన మంచినీటి ట్యాంకులు నిర్మించారు. మోటారు వేసినప్పుడు అన్నింటికీ పైకి నీరు ఎక్కాలి. దాంతో పైపులైన్‌పై అధికంగా ఒత్తిడి పడుతుంది. దాని ఫలితం తరచూ పదేపదే లీకేజీలతోపాటు ఇతర ప్రాంతాల్లోనూ వస్తూ ఉన్నాయి. ఒక్క లీకేజీ వాడితే గృహాలకు సరఫరా ఆపేస్తున్నారు. ఆ పైపులైనుకు పగ్గుంధీగానే వాల్వులు ఏర్పాటు చేశారు ఏదైనా పైప్‌లైన్ మరమ్మత్తు చేసుకోవాలంటే వాల్వులతో ఆ లైనుకు ఆపేసి మిగిలిన ప్రాంతానికి కొనసాగించవచ్చు కానీ ఇప్పటివరకు ఆ వాల్వులు ఎక్కడ ఉన్నాయనేది ఇప్పటివరకు చూడలేదు. మోటార్ వేయడం సజావుగా ఎక్కితే సరి లేదంటే లేదు. అనేలా నిర్వహణ ఉంది.

సాంకేతిక అధ్యయనం ఏదీ..?

టిడ్కోల్లో పదేపదే లీకేజీలు వస్తున్నా ఇప్పటివరకు సాంకేతిక అధ్యయనం లేదు. లీకేజీ వచ్చినప్పుడు చేస్తున్నది లేదు. ఇటీవల టిడ్కో అధికారులు ఈ కాలనీ పరిశీలించారు. సమస్యపై ఇప్పటివరకు వారు తీసుకున్న చర్యలు లేవు. పురపాలక సాదాసీదా నిర్వహణ చూడటం మినహా శాశ్వత దృష్టి లేదు. 2022లో జూన్ ఈ గృహాలను లబ్ధిదారులకు అప్పగించారు. అప్పటి నుంచి స్థానికంగా ఉండే నీటిలో ఫ్లోరిన్‌శాతం అధికంగా ఉందని తాగేందుకు పనికిరాదని సోమశిల నీటిని విడుదల చేయాలని అధికారులకు మొరపెట్టుకుంటూనే ఉన్నారు. సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు, ధర్నాలు రాస్తారోకోలు చేసి అధికారులను మొరపెట్టుకున్నా పరిష్కారం మాత్రం జరగలేదు.

నిత్యావసరాలు అందజేత



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా పోస్టాఫీసులో నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట.మధు బాబు నాయుడు, 18వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి, సంయుక్త సేవా సంస్థ సభ్యులైన శానం హరి, సంస్థ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద రావు, షేక్ ఖాదర్ బాషా, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కండ్లగుంట మధుబాబు నాయుడు, శానం హరిలను సంస్థ ద్వారా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దాతల సహకారంతో గత పది సంవత్సరాలుగా అనేక రకాలైన సేవలు అందించడం గొప్ప విషయమని తెలిపారు. తానుకూడా సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలందించానని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పేద పిల్లలను సంరక్షించడం అభినందనీయమన్నారు. సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు అధైర్యపడొద్దని మీకు అండగా ఉంటామని, ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. వీరికి సహాయం అందజేస్తున్న దాతలను అభినందించారు. సంయుక్త సేవాసంస్థకు అండదండగా ఉంటానని తెలిపారు. సంయుక్త సేవాసంస్థలో ఉన్న ప్రతి సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నేలటూరి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలను సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, బెజవాడ.ప్రకాష్ శకుంతలమ్మ దంపతులకు, సామ్ సదాప్ - అమూద సదాప్ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవీలత దంపతులకు, డాక్టర్ పి.పద్మజకు, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి, డాక్టర్ పి.శ్రీధర్ - డాక్టర్ కె.రూప్నీ దంపతులకు, ఎమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు, నాట్యావారిణి గంగపట్నం లిఖితమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

'గూగుల్ కిడ్స్' స్కూల్ ప్రారంభం



మాట్లాడుతున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్‌లోని "గూగుల్ కిడ్స్ ఇంటర్ నేషనల్ స్కూల్"ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. స్కూల్ యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా చూడకుండా, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విధంగా ఉండేలా చూడాలని కోరారు. గురువుల బాధ్యత, విద్య ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆలా శ్రీను, వెంకటేశ్వర్లు నాయుడు, జవంగుల మల్లికార్జునరావు, జనసేన నాయకులు సిద్ధు, సమ్మును వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది..



ప్రజాశక్తి-కావలి : తన తండ్రి తాటికొండ రామ మూర్తి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ ఆదివారం కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో 51వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాతల సహకారంతో 5రాష్ట్రాల్లో లైవ్ బ్లడ్ అందజేస్తున్నారన్నారు. ఈ రోజువారీ తండ్రి తాటికొండ రామమూర్తి తృతీయ వర్ధంతి సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. వారికుటుంబ నేపథ్యంలో భాగంగా జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా లోకసత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు తాటికొండ రామ్మూర్తి నాయుడు స్థానిక సంస్థల ప్రతినిధులకు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. సాయిపేట మాజీ సర్పంచ్‌గా, సహకార సంఘ ప్రెసిడెంట్‌గా, సాయిపేట గ్రామాన్ని ఆదర్శంగా విలువలతో పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసిన పరిపాలన దక్షులు ఉత్తమ ప్రజాప్రతినిధిగా పని చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. నెల్లూరు జిల్లాలో ఆదర్శ రాజకీయ నాయకులుగా నిలిచారని, వారి సేవలను కొనియాడారు. రామమూర్తి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నవీన్ రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఎ.పి.టి.ఎఫ్. రాష్ట్ర నాయకులు జి.కృష్ణయ్య, నవీన్ ఉపాధ్యాయులు మహేష్, మేడం కాటంరెడ్డి, మదురెడ్డి, దివి మాలకొండయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు హేమ, శశాంక్ పాల్గొన్నారు.

ఆదరణకేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి కోర్టు ఎదురుగా ఉన్న శ్రీనివాసా మెడికల్ షాపు 3వ వార్షికోత్సవం సందర్భంగా షాపు యజమాని మేడం సురేష్ రెడ్డి ఆదివారం బోగోలు మండలం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎయిడ్స్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి లోక్‌సత్తా సభ్యులు మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సురేష్ రెడ్డి అనాథలకు అభాగ్యులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. డైరెక్టర్ సింహాద్రి మాట్లాడుతూ దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వారి మంచి మనసుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు, కట్టెపల్లి భవాని, ఆదరణ కేంద్రంలోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాగుంటకు చెంచలబాబు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడిపి మాజీ చైర్మన్ పి చెంచలబాబు యాదవ్ ఘనంగా సన్మానించారు. ఆదివారం నెల్లూరులోని మాగుంట కార్యాలయం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను పార్లమెంట్ హౌస్ కమిటీ సభ్యులుగా నియమించడంపై శాలువాతో ఘనంగా సత్కరించారు. చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలే ఇలాంటి అత్యున్నత శిఖరాలకు చేరవేశాయని ఆయన సేవలను గుర్తించి ఆయనకు ఈ పదవిని ఆయనకు దక్కడం సంతోషదాయకమన్నారు. అనంతరం చెంచలబాబు యాదవ్‌తో పాటు టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, పార్లమెంట్ హౌస్ కమిటీ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

కాజ్‌వే నిర్మాణం కల నెరవేరేనా..

- గత రెండు నెలల నుండి ఆగిన పనులు
- ఈ ప్రభుత్వంలోనైనా పూర్తవ్వాలని కోరుతున్న పెన్నా పరీవాహక ప్రజలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేట మండల వాసుల దశాబ్దాల కల ముదివర్తిపాలెం-ముదివర్తి కాజ్‌వే, ఆ కాజ్‌వే పనులకు గత ప్రభుత్వంలో బీజం పడి పనులు మొదలుపెట్టిన రెండు వారాల్లో ఎన్నికలు రావడంతో ఎక్కడ మొదలు పెట్టిన పనులు అక్కడే ఉన్నాయి. గత 2 నెలల నుండి పనులు ఏమాత్రం ముందుకు సాగలేదు. బిల్లులు చెల్లించక పోవడంతో మిషన్లు కూడా కథలని పరిస్థితి. కోవూరు నియోజకవర్గాన్ని రెండుగా చిలుస్తూ విడవలూరు, ఇందుకూరుపేట మండలాల మధ్యలో పెన్నానది ఉంది. అయితే కాజ్వే నిర్మాణంతో రెండు మండలాలకు అటు ఇటు రాకపోకలు సాగించేందుకు ఎంతో అనుగుణంగా ఉంటుంది. 35 కిలోమీటర్లు తిరిగి వెళ్లే బాధ తప్పుతుంది. అదేవిధంగా కాజ్‌వే నిర్మాణంతో పెన్నా నీరును నేరుగా సముద్రంలోకి పంపకుండా నివారించవచ్చు. తద్వారా ఇప్పటికే భూగర్భజల ఉప్పునీరు అయిన గ్రామాలను కాపాడుకోవచ్చు. నీటిని నిల్వ ఉంచడం ద్వారా ఎన్నో హెక్టార్ల పంట పొలాలకు నీటిని అందించి పంటను పండించవచ్చు. భూమి ధరలు కూడా పెరిగి రైతులకు మంచి జరుగుతుంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఉప్పునీరు చేరి పంటలు పండక జీవనోపాధిని ఇక్కడి రైతులు కోల్పోతున్నారు. ప్రజల అవసరాల కోసం ప్రారంభించిన కాజ్‌వే పనులు నత్తనడకన సాగుతున్నాయి. అసలు కాజ్‌వే నిర్మాణం పూర్తి అవుతుందా లేదా అనే ప్రశ్న మండల వాసులు మెదడులో మెదలుతుంది. మంచి ఆశయంతో ప్రారంభించినా, ఆచరణలో మాత్రం ఒక అడుగు ముందుకి, రెండడుగులు వెనక్కి అన్నట్లుగా తయారైన పరిస్థితి. గతంలో నాయకులు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తామని వాగ్దానాలు చేసినా ఆచరణ మాత్రం లేదని, ఈ కాజ్‌వే పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా తయారైందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ఎంఎల్ఎ, నాయకులు అందరూ చొరవ తీసుకుని ఇటు ఇందుకూరుపేట మండలానికి అటు విడవలూరు మండలానికి ఉపయోగపడే కాజ్‌వే నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిలాఫలకం

పొన్నబోయిన చెంచుకిషోర్ బాబు, టిడిపి నేత



ఈ కాజ్‌వే నిర్మాణంతో ఇందుకూరుపేట, విడవలూరు, అల్లూరు మూడు మండలాలకు రవాణా మార్గం సులభతరమైతుంది. అంతే కాకుండా 30 గ్రామాల మేర భూగర్భ జలాలు పెరిగి పంటలు పంటల పండడంతో పాటు తాగునీరుకు ప్రజలు ఇబ్బంది పడకుండా నీరు అందరికీ అందుతుంది. కాజ్‌వే నిర్మాణంతో భూమి ధరలు కూడా పెరిగి రైతులకు మంచి జరుగుతుంది. ఎంఎల్ఎ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు జరిగే విధంగా పటుపడతాము.

మైపాటి సుబ్రమణ్యం, ముదివర్తిపాలెం వాసి



మేము ఎన్నో సంవత్సరాల నుండి కాజ్‌వే నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాము. గత ప్రభుత్వం ఎన్నికల సమయానికి కాజ్‌వే పనులు చేస్తున్నా మని నమ్మబలికి ఎన్నికల అనంతరం ఆ ఊసే లేకుండా ఎన్నికల తరవాతి నుండి మళ్లీ ఇప్పటి వరకు ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు ముందుకు సాగలేదు. టిడిపి ప్రభుత్వంలో నైనా ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో కాజ్‌వే నిర్మాణం పూర్తి అవుతుందని కోరుకుంటున్నాను.

మంత్రి 'ఆనం'ను కలిసిన వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు



ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుదారి తిరుపాలు, రాష్ట్ర సెక్రటరీ శేషయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నగళ్ళ ఉదయ్‌కుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా చైర్మన్ అభిరామ్, తదితర జిల్లాల చైర్మన్‌లు, అధ్యక్షులు ఆదివారం నెల్లూరులో మంత్రి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రస్తుతం ఉన్న దేవాదాయ శాఖలో ఉన్న పరిస్థితుల గురించి రాష్ట్ర అధ్యక్షులు మంత్రికి వివరించారు. వినియోగదారుల నుంచి దేవాలయాల పరిధిలో వస్తువుల విక్రయాలపై అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, అలాగే పార్కింగ్ సంబంధించిన రుసుమును, ఫూట్ రోడ్డు పరిధిలో ఉన్న, దేవాలయాల్లో టోల్ ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతూ వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని మంత్రికి తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి దేవాలయాల్లో ఎటువంటి ఇబ్బందులు వినియోగదారులు ఎదుర్కోకుండా చూడాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-కావలి

శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిపాలెంలో ఆదివారం నిర్వహించిన "జిల్లా స్థాయి సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీల"ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎకు స్థానిక నాయకులు, పోటీల నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పోటీలను తిలకించడానికి భారీఎత్తున ప్రజలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సాంప్రదాయ పోటీలను చౌదరి పాలెం గ్రామస్తులు నిర్వహించడం అభినంద నీయమని తెలిపారు. ఒక పండుగ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య పిల్లలు, పెద్దలు ఈ పోటీలను తిలకించటానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గోమాతల విశిష్టతను ఆయన వివరించారు.



పోటీలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి



ఫండింగ్ నగదును అందజేస్తున్న సభ్యులు

ఆటో యూనియన్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేట మండల ఆటో యూనియన్ సర్వసభ్య సమావేశం నెల్లూరు జిల్లాలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కఠారి అజయ్‌కుమార్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆగష్టులో జరిగే కౌన్సిల్ సమావేశాలకు రూ.5200 ఫండింగ్ నగదును ఆటో యూనియన్ సభ్యులు అందజేశారు. సిఐటియు కార్యాచరణ గురించి చర్చించారు. అదేవిధంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, నెల్లూరు నగర కార్యదర్శి మురళి, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు చాన్ బాషా, ఇందుకూరుపేట అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు, మనోహర్, నరసింహ, సతీష్, సీనయ్య, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ముస్లిం కాలనీలోని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని టిడిపి మైనారిటీ నాయకులు సయ్యద్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తన స్వంత స్థలంలోనే వాటర్ ప్లాంట్‌కు ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు.

బామా సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి-కావలి

బాల సుబ్రమణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ (బామా) వ్యవస్థాపక కార్యదర్శి, కావలి పట్టణంలో కళాకారులకు, సేవాభిలాషులకు అండగా నిలిచి, విభిన్న కళాకారులను కావలికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి "లేబాకుల సుధాకర్ రెడ్డి" సంస్మరణ సభ ఆదివారం సాయంత్రం కావలి సబ్‌కోర్ట్ వెనుక ఉన్న "ది హోల్‌సేల్ కట్ పీసెస్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్" కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో సుధాకర్‌రెడ్డికి ముఖ్య స్నేహితులు కాళిదాసు పురుషోత్తం, డాక్టర్ బెజవాడ రవికుమార్, బామా సభ్యులు చెన్నా వెంకట్రామయ్య, కృష్ణ మోహన్, టంగుటూరి శివ ప్రసాద్, డాక్టర్ "శ్రీ రామ్ మనోహర్ రెడ్డి, రెడ్‌క్రాస్ రవిప్రకాష్, రోటరీక్లబ్ సెక్రటరీ మొగల్ సలీమ్‌బేగ్, చాకలకొండ శారద, టి.మాల్యాద్రి (సిపిఎం), సుధాకర్ రెడ్డితో పరిచయం ఉన్నవారు, అభిమానులు సుధాకర్ రెడ్డి చేసిన కళా సేవలను గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి కావలి గురించి రచించిన (కనక పట్నం కావాలండి) గీతాన్ని, అయన నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వీడియో ద్వారా ప్రదర్శించగా, ఉమాశర్మ వ్యాఖ్యనించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థి దశలో అయన ఎన్‌టిఆర్ అభిమాన సంఘం స్థాపించారన్నారు. రచనా వ్యసంగం, పలు సినిమాలకు చక్కని సమీక్షలు రాసేవారని తెలిపారు. కావలిలో సోషలిస్ట్ ఫోరం లో పనిచేశారని, కావలి ఫిల్మ్ సొసైటీ ఏర్పాటు చేశారన్నారు. దేశంలో పేరెన్నికగన్న సత్యాజిత్ రే, శాంతారామ్, మృణాల్ సేన్, శ్యామ్ బెనెగల్, పట్టాభి, గోపాలకృష్ణన్, అరవిందన్ లాంటి దిగ్గజాలు పలు భాషల్లో నిర్మించిన ఉత్తమ చిత్రాలను, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన చార్లీచాప్లిన్, లాంటి మేటి దర్శకుల మేటి చిత్రాలను కావలిలోని సభ్యులందరూ చూసే అవకాశం కల్పించారన్నారు. వాటిపై పెద్ద ఎత్తున గోష్టులు నిర్వహించి, పూణే ఫిల్మ్ ఆర్కైవ్స్ నుండి ప్రఖ్యాతి గాంచిన చిత్రాలను తెప్పించి, ప్రదర్శనలు ఏర్పాటు చేసి, మద్రాస్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ లెక్చరర్లను పిలిపించి సెమినార్లు జరిపించే వారన్నారు. 2003-04లో బాల సుబ్రహ్మణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ (బామా) సంస్థను స్థాపించి, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమా లు నిర్వహించారన్నారు. ఈ సంస్థను 20 సంవత్సరాల పాటు విజయవంతంగా నిర్వహించి, 2023 సంవత్సరంలో ఇక కార్యక్రమాలు నిర్వహించలేమని, సంస్థను రద్దు చేస్తున్నట్లు ఒక కార్యక్రమం నిర్వహించి, తెలిపారు. ఈ సందర్భంగా బామా సంస్థలో మిగిలిన రూ.10 లక్షలను సంస్థ నిర్వాహకులకు అప్పజెప్పిన నిజాయితీ పరుడన్నారు. కాగా సుధాకరరెడ్డి గొప్పదాత, తన తల్లిదండ్రుల పేరుమీద 'నా' ఫౌండేషన్ 'సంస్థను స్థాపించి, గ్రంథాలయాలకు లక్షలాది రూపాయల గ్రంథాలను అందజేశారని తెలిపారు. ఆయన మృతి కావలి కళారంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



బామా సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ముంజీర్ సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉపాధ్యాయులుగా ముంజీర్ విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని ఎంఇఒ మస్తాన్ వలీ పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఆదివారం స్థానిక షాదీ మంజిల్‌లో జరిగిన ఆయన సన్మాన సభలో మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ మాట్లాడుతూ తను పనిచేసిన అన్ని పాఠశాలల్లో ఆదర్శ ఉపాధ్యాయుడుగా మన్ననలు పొంది దువ్వూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన షేక్.ముంజీర్‌అహ్మద్ ధన్యుడని కొనియాడారు. అలాగే పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 41 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి ఎందరో విద్యార్థినీ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం ఆయన పనిచేసిన పాఠశాలల ఉపాధ్యాయులు, శిష్యులు, బంధుమిత్రులు ముంజీర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మండల విద్యాశాఖ అధికారులు పి.మోహన్ రావు, షేక్ అల్లాభక్షు, జి.ఓబులురెడ్డి, యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు ఎమ్‌డి.ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

సరుకులు అందజేత

ప్రజాశక్తి-కావలి



టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు తన సొంత నిధులతో తాళ్లూరు.సురేష్ అనే నిరుపేద కుటుంబానికి బియ్యం, నూనె, పప్పు దినుసులు మొదలగు ప్రొవిజన్స్ వితరణ చేశారు. ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో నివసిస్తున్న తాళ్లూరు. సురేష్ 2021 సంవత్సరం నుండి యాక్సిడెంట్‌కి గురై గత కొంతకాలంగా మంచానికి పరిమితమై జీవనోపాధి కోల్పోయినందున ఆ కుటుంబానికి తనవంతు సహాయంగా ట్రస్ట్ ద్వారా సహాయం చేశామన్నారు. తన జీతంలో కొంత భాగం ప్రతినెలా ఇటువంటి అభాగ్య కుటుంబాలకు సహాయం చేయడం తనకు సంతృప్తిని ఇస్తుందని, అదేవిధంగా సమాజంలో చాలా మంది ఇటువంటి అవసరార్థులు ఉంటారని, ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు వారికి తోచిన సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు, సెక్రటరీ గాదిరెడ్డి. హరనాథ్, జె.వి.వి. కోశాధికారిటి సుబ్బరామశర్మ, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, జాగో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్.జమీర్, ట్రస్ట్ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొంగూరు మాలిచేలలో వెలసియున్న అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలు 7రోజులు పాటు నిర్వహించగా ఆదివారం ఘనంగా ముగిశాయి. తిరునాళ్ల సందర్భంగా వేలాదిమంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరిరోజు మహిళా భక్తులు ఉపవాసాలతో పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చివరిరోజు ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఎడ్లతో బండ లాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను దేవస్థానం పెద్దలు అందజేశారు.

పేద కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జెపి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డులో నిరుపేద కుటుంబమైన కొలగాని పెంచలమ్మ కుటుంబానికి రెండు నెలల సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఐటీ కోఆర్డినేటర్ పులిపాటి అనిల్‌కుమార్, ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు దాడి భానుకిరణ్, నాయకులు మాధవ, వంశి, బాలాజీ, కిరణ్, పాటి రాఘవేంద్ర, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అప్పారావు పాలెం, నల్లపరెడ్డిపల్లి గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు జనసేన ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి నలిశెట్టి చేతుల మీదుగా నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ పులిపాటి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలైన బొగ్గవరపు మహిత, సుకన్యలకు రెండు నెలల సరిపడా నిత్యావసర సరుకులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేనున్న రోజుల్లో ఏ సమస్య ఎదురైనా జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు దాటి భాను కిరణ్, సీనియర్ నాయకులు ప్రసాద్, పవన్, మాధవ బండారుపల్లి, నాయకులు ప్రసాద్, తదితరులున్నారు.





చెత్తను తొలగిస్తున్న కార్మికులు

మురుగు కాలువల్లో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల గ్రామంలో మురుగు కాలువలలో ఆదివారం గ్రామ సర్పంచ్ చలమశెట్టి పెంచలయ్య, ఉప సర్పంచ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పేరుకుపోయిన పూడికతీసి, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. పూడిక తీత మట్టిని ట్రాక్టర్ ద్వారా బయట ప్రాంతంలో పడేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అన్నలూరు బాలకృష్ణ పాల్గొన్నారు.

పలుచోట్ల ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు



మర్రిపాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాయకులు తాటిపర్తి లక్ష్మయ్యమాదిగ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు వడ్లపల్లి రమణమ్మమాదిగ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ అలుపెరుగని పోరాట యోధుడిని, బహుజన నాయకుడుగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచారన్నారు. 30యేళ్ల ఎంఆర్‌పిఎస్ సుదీర్ఘ పోరాటం తర్వాత ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్‌సి వర్గీకరణ తప్పక జరిగి మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కె.తిరుపతయ్య మాదిగ, ఎన్.అంకయ్య మాదిగ, చిన్నా, జనసేన, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కో-కన్వీనర్ తాతిపూడి డేవిడ్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కాకి అంకయ్య, చేవూరి రవితేజ, శేషం రమేష్, కొండిపోగు ప్రసాద్, బక్క శ్రీనివాసులు, కాకి హరి, ప్రభాకర్, యశ్వంత్ పాల్, చేవూరి సునీల్, తేజష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మహా జననేత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర ఎంఆర్‌పిఎస్ ఆత్మ గౌరవ జెండా ముఖ్య అతిథి ఎం.ఇ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ ఆవిష్కరించారు. తదుపరి మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌పి సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో గార జానకి ఎంఎస్‌పి మహిళా జిల్లా నాయకురాలు, కత్తి శివయ్య నియోజకవర్గ ఉపాధ్యక్షులు, చేవూరు వర ప్రసాద్ ఎంఎస్‌పి కావలి పట్టణాధ్యక్షుడు, దావులూరు జార్జి బోగోలు మండల అధ్యక్షులు నవీన్, చేవూరు రాజేష్, చక్రవర్తి, శివ, అఖిల గుంట సామ్యేల్, తదితర నాయకులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఆర్ పిఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం జెండాను ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురవయ్య మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్ జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ జులై 7న 1994 సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ 20మంది యువకులతో ప్రారంభమైనదన్నారు. 1999 నవంబర్ నెల కల్లా మాదిగల ఆ కాంక్షలు అయిన ఎస్‌సి వర్గీకరణ జరిపించుకొని 2004 అనుభవిస్తూ మాదిగలు అన్ని రూపాలలో అభివృద్ధి చెందే క్రమంలో ఎన్నో ఉద్యమాలు ధర్నాల రూపంలో రాస్తారోకోల్ల రూపంలో సభల రూపంలో ప్రభుత్వాలపైన ఒత్తిడి చేయడం జరుగుతుంద న్నారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీర్ జాషువా మాట్లాడుతూ గుండె జబ్బులు పిల్లలు ఉద్యమం నడిపి ఆరోగ్యశ్రీ రూపకర్త మంద కృష్ణ మాదిగ అదేవిధంగా సొంత ఇంట్లో వివక్షతకు గురి అవుతున్న వికలాంగుల కోసం పోరాటం చేసి వికలాంగులకు రూ.200 నుంచి ఈరోజు రూ.6వేల పెన్షన్ తీసుకుంటున్నారంటే అది ఒక మంద కృష్ణమాదిగ పుణ్యమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు గడ్డం రాజా, గొల్లపల్లి రమేష్ మాదిగ, విహెచ్ పిఎస్ నాయకులు గొల్లపల్లి వెంకటేష్, హజరత్ మాదిగ, ఎద్దల మధు, కిరణ్, కంచుపాటి సురేష్ మాదిగ, కన్నెమరకలు పెంచలయ్య, రావినూతల రోశయ్య మాదిగ, నల్లిపోగు పెంచలనరసింహులు మాదిగ, జనసేన మండల నాయకులు నాగేళ్ల రవి, పవన్ కళ్యాణ్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి, కలిగిరి : మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కలిగిరిలో ఘనంగా ఎంఆర్‌పిఎ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్‌సి వర్గీకరణ సాధనకై అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం మాదిగల ఆత్మగౌరవ పతాకమైన ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించి, మంద కృష్ణమాదిగ జన్మదినం సందర్భంగా కేకు కటింగ్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్, ఎంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.